


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం 12 మార్చి 2025 5 పేజీలు




## దర్పల్లి, సిరికొండ మండలాల్లో

# వరి పంటను పరిశీలించిన కలెక్టర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



దర్పల్లి, సిరికొండ మండలాల్లోని ఆయా ప్రాంతాలలో ప్రస్తుత యాసంగిలో రైతులు సాగు చేస్తున్న వరి క్షేత్రాలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మంగళవారం పరిశీలించారు. బోరుబావుల కింద సాగవుతున్న వరి పైరు ఏ స్థితిలో ఉంది, సాగునీటి లభ్యత ఏ మేరకు అందుబాటులో ఉంది అన్న అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. దర్పల్లి మండలం చెరువుతండా శివారులో ఒడ్డేటి చిన్నసాయిలు, సిరికొండ మండలం పెద్ద వాల్గోట్ శివారులో శోభన్ రాజు అనే రైతులకు చెందిన వరి పైర్లు పాక్షికంగా కొంత విస్తీర్ణంలో ఎండుముఖం పట్టడాన్ని గమనించిన కలెక్టర్, అందుకు గల కారణాల గురించి వ్యవసాయ అధికారులను, సంబంధిత రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేవలం బోరు బావులపైనే



ఆధారపడి పంటలు వేసిన తరుణంలో ప్రస్తుతం భూగర్భ జలాలు అడుగంటిపోయి వరి పంటకు పూర్తి స్థాయిలో సాగు నీరు అందడం లేదని రైతులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. పై మండలాలలో ఎన్ని ఎకరాల విస్తీర్ణంలో వరి పంట సాగు చేశారు, ఎంత విస్తీర్ణంలో పంట ఎండిపోయే దశకు చేరింది, మిగితా విస్తీర్ణంలో వరి పంట దిగుబడులు చేతికి వచ్చేందుకు ఇంకా ఎంత సమయం పడుతుంది, ఎన్ని తడులు నీరు అవసరం అవుతుంది, గతేడాది యాసంగిలో పంటల పరిస్థితి ఎలా ఉండింది, ఏ రకం ధాన్యం (మిగతా 2లో)

## పట్టణ ప్రజలు అనధికారిక లేఔట్లు వెంటనే

# క్రమబద్ధీకరణ చేసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



అనధికారలే అవుట్లు, వ్యక్తిగత ప్లాట్ల క్రమబద్దీకరణకు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని దరఖాస్తు దారులు సద్వినియోగ పరుచుకునే విధంగా సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. మంగళవారం కామారెడ్డి మునిసిపాలిటీ లో ఎల్.ఆర్.ఎస్. హెల్ప్ లైన్ డెస్క్ లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లే అవుట్లు, ప్లాట్ల రెగ్యులరైస్ చేసుకునేందుకు దరఖాస్తు చేసుకున్న వారికి ఫోన్ల ద్వారా సమాచారం అందించాలని తెలిపారు. మార్చి 31 వరకు ప్రభుత్వం కల్పిస్తున్న రిబేట్ గురించి



విస్తృతంగా దరఖాస్తుదారులకు తెలిసే విధంగా ప్రచారం చేయాలనీ తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో ఎల్.ఆర్.ఎస్. పై ఏర్పాటుచేసిన కౌంటర్ లను కలెక్టర్ పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతీ దరఖాస్తు దారునికి సమాచారం అందించి, రిబేట్ గురించి తెలియజేయాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. ప్రతీ రోజూ ఎల్.ఆర్.ఎస్.పై సమీక్షించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ను ఆదేశించారు.పట్టణంలో పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని తెలిపారు. వేసవి కాలం దృష్ట్యా మొక్కలకు (మిగతా 2లో)

## పసుపు రైతుల ఆందోళనలు

# ప్రభుత్వానికి కనిపించడం లేదా

### - ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**సూర్య - మోపాల్**

నిజామాబాద్ పసుపు రైతుల ఆందోళనలు ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రశ్నించ్చారు. మాటలు చెప్పిన కేంద్ర,రాష్ట్ర, ప్రభుత్వాలు రైతులను ఆదుకోవడానికి మాత్రం ముందుకు రావడం లేదని అన్నారు. ఈ మేరకు ఆమె "ఎక్స్" లో పోస్ట్ పెట్టారు.క్వింటాల్ పసుపుకు రూ 15వేల మద్దతు ధర కల్పిస్తామని ఎన్నికల సమయంలో రాహూల్ గాంధీ, రేవంత్ రెడ్డి, ఇచ్చిన హామీ ఏమైంది అని ప్రశ్నించి నారు. పసుపుకు కనీసం రూ 9వేలు రాని పరిస్థితి ఉంటే, రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించడానికి చర్యలు తీసుకోకపోవడం దారుణమని మండి పడ్డారు. ఇది రైతులను నయవంచన చేయడమేనని పెర్కన్నారు. పసుపు బోర్డు తీసుకొచ్చామని చెబుతున్న బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ గిట్టుబాటు ధర రాకపోయినా కనీసం రైతులతో మాట్లాడలేదని విమర్శించారు. పసుపుకు ధరలు పెంచుతామని మరిన్ని ప్రయోజనాలు కల్పిస్తామని పసుపు బోర్డు ప్రారంబొత్సవంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించ్చారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం రూ 15వేల మద్దతు చెల్లించి పసుపు పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.





## నర్సరీలో మొక్కలు

# ఎండి పోకుండా చూడాలి..!

### - రానున్న హరితహారం వరకు మొక్కలను సిద్ధం చేయాలి..!

### - ఆర్డిఓ మన్నె ప్రభాకర్

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండలం లో నీ రుద్రారం గ్రామం లో వున్న నర్సరీనీ మంగళవారం ఆర్డిఓ మన్నే ప్రభాకర్ ఆకస్మికంగా పరిశీలించారు మొక్కలను పెంచడం, సంరక్షించడం వాటిని వివిధ ప్రయోజనాల కోసం అందించడానికి సిద్ధంగా వుండే విధంగా చూడాలని కోరారు ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ హసన్ తో మాట్లాడారు, హరిత హారం పథకానికి నర్సరీల మొక్కలు సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు నర్సరీ లో పెంచుతున్న మొక్కలు ఎండిపోకుండా ఉండేందుకు ఎప్పటికప్పుడు నీటిని పైపుతో పారించాలని తెలిపారు నర్సరీ పెంపకంలో వివిధ రకాల మొక్కలను పెంచడం ద్వారా కాలుష్య రహితంగా, పళ్ళ చెట్లు, పూల మొక్కలు, నీడనిచ్చే మొక్కలను, నర్సరీ లో పెంచాలని నర్సరీని, (మిగతా 2లో)

## జాతీయ రహదారిపై

# పెట్రోలింగ్ పెంచాలి

### - జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

**సూర్య- బిక్కనూర్**

44వ జాతీయ రహదారిపై పోలీస్ పెట్రోలింగ్ ను పెంచాలని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర సూచించారు. మంగళవారం ఆయన పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండల పరిధిలో ఉన్న కేసుల వివరాల రిజిస్టర్ ను పరిశీలించారు. కేసులను పెండింగ్లో ఉంచకుండా త్వర త్వరగా పరిష్కరించాలని సూచించారు. గ్రామాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా గ్రామస్తులను ప్రోత్సహించాలని చెప్పారు. కాగా తొలిసారిగా పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఎస్పీకి సీఐ సంపత్ కుమార్, ఎస్సై ఆంజనేయులు పూలే బొకేతో సన్మానించారు. ఈ సందర్భంగా పోలీసుల నుండి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు



# దర్పల్లి, సిరికొండ మండలాల్లో వరి పంటను పరిశీలించిన కలెక్టర్

(మొదటి పేజి తరువాయి)

సాగు చేస్తున్నారు తదితర వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. ఎండుముఖం పడుతున్న పంటలకు సాగు అందించేందుకు వీలుగా ఏవైనా ప్రత్యామ్నాయ మార్గాలు అందుబాటులో ఉంటే పరిశీలించాలని అధికారులకు సూచించారు.కాగా, సాగునీటి విషయమై రైతుల్లో అవగాహన పెంపొందించాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. కనీసం వచ్చే యాసంగి సీజన్లో నైనా సాగునీరు వనరుల లభ్యతను బట్టి తగిన పంటలు వేసుకునేలా చైతన్యపరచాలని సూచించారు. ముఖ్యంగా బోరుబావులపైనే ఆధారపడి పంటలు పండిస్తున్న రైతులకు భూగర్భ జలాల పరిస్థితి గురించి వివరిస్తూ, రబీలో పూర్తి విస్తీర్ణంలో వరి పంట వేయకుండా ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకునేలా ప్రోత్సహించాలని అన్నారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగించుకునేలా చూడాలని, క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వాజిద్ హుస్సేన్, ఏ.ఓలు బి.శ్రీనివాస్ రావు, వెంకటేష్, ఏ.ఈ.ఓ లక్ష్మిప్రసన్న, తహసీల్దార్ మాలతి తదితరులు ఉన్నారు.

## దట్టమైన అటవీ ప్రాంతంలో వెలసిన రాజరాజేశ్వర స్వామి ఆలయ ప్రతిష్టాపన కు హంపి పీఠాధిపతి రాక...!

సూర్య ఎల్లారెడ్డి



ఎల్లారెడ్డి మండలం లోని వెల్లుట్లపేట దట్టమైన అటవీ ప్రాంతం లో వెలసిన శనంగిపల్లి రాజరాజేశ్వర స్వామి ఆలయ ప్రతిష్టాపనకు ముహూ ర్తాన్ని ఖరారు చేయడానికి హంపి పీఠాధిపతి శ్రీ విద్యారణ్య భారతీ స్వామీ మంగళవారం స్వయంగా విచ్చేశారు, దాంతో వెల్లుట్ల పేట, అటవి ప్రాంతంలో ఉన్న చిన్న చిన్న తండాలు గ్రామాలో ఉన్న భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు ఈ సందర్భంలో హంపి పీఠాధిపతి విద్యారణ్య భారతి స్వామీజీ శనంగి పల్లె రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఆలయ ప్రతిష్టాపన ముహూర్తం వర్షాకాలం తొలకరి జల్లులు కురిసే మాసం లో జూన్ రెండును. ఖరారు చేసి భక్తులకు ఆధ్యాత్మిక సందేశం అందజేశారు. రాజరాజేశ్వర స్వామి అనుగ్రహం వల్ల గ్రామాభివృద్ధికి మరింత వృద్ధి చేకూరుతుందని స్వామీజీ ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాకులు మల్లికార్జున స్వామి వెల్లుట్ల పేట గ్రామస్తులు గౌరిశెట్టి కిషన్ గుప్తా, మాజీ ఎంపీటీసీ సుతారి సాయిలు, గోష్కె గణపతి , కొరి ఎల్లప్ప, కొయ్యల రాజా గౌడ్ , బంధం భూమయ్య, పెంట అంజయ్య , కొట్టాల బాలాజీ, గాండ సాయిరాం ఓట్లం భాస్కర్ , బాల్ లింగం , గాండ్ల మోహన్, తదితరులు పాల్గొన్నారు



## అన్ని రంగాల్లో మహిళల భాగస్వాములు కావాలి

**- పిఆర్టియు జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి**

సూర్య-నవీపేట్:

మహిళలు అన్ని రంగాల్లో భాగస్వాములై వారి ప్రాధాన్యతను మరింత పెంచుకోవాలని పిఆర్టియు జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి అన్నారు. పిఆర్టియు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా రైతు వేదికలో మంగళవారం సమావేశం ఏర్పాటు చేసి మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పిఆర్టియు జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కిషన్ మాట్లాడుతూ కుటుంబంలో మహిళ పాత్ర కీలకమైందని, మహిళా ఆదిపత్యం ఉన్న కుటుంబాలు అభివృద్ధి చెందడమే నిదర్శనమని అన్నారు. అందుకే మహిళలు మొహమాట పడకుండా అన్ని రంగాలలో ప్రాతినిధ్యం వహించాలని అన్నారు. మహిళా ఉపాధ్యాయుల కోసం పిఆర్టియు ఎంతో కృషి చేసిందని కానీ సంఘాన్ని కాదని పార్టీల వైపు మొగ్గు చూపడం ఆశ్చర్యం కలిగించిందని, సమాజంలో స్త్రీ, పురుషుల తేడా లేకుండా సమానత్వం రావాలని అందుకు మహిళ ఉపాధ్యాయులు పాఠశాల స్థాయిలోనే కృషి చేయాలని ఎంఈఓ అశోక్ అన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల అధ్యక్షులు భూమయ్య, ప్రధాన కార్యదర్శి శివకుమార్, ఉపాధ్యాయులు రాధ, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడ దుస్తుల పంపిణీ

సూర్య మాక్లూర్



మండలంలోని మాణిక్ భండారు గ్రామ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు క్రీడ దుస్తులను బోర్గం (కే) గ్రామానికీ చెందిన మట్ట చరణ్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మట్ట చరణ్ మాట్లాడుతూ విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా చదువుతో పాటు రాష్ట్ర,జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలన్నారు.చదువు నేర్పిన గురువులకు,తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు.ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## ఫలించిన జుక్కల్ ఎమ్మెల్యే కృషి

**- మద్నూర్ - రుద్రూర్ హైవే కి 156 కోట్లు నిధుల విడుదల**

**- తోడుగా రాష్ట్ర రహదారుల మంత్రి కోమటి రెడ్డి,**

**- సహకరించిన కేంద్ర మంత్రి**

సూర్యకామారెడ్డి /జుక్కల్



కామారెడ్డి జిల్లాలోని జుక్కల్ నియోజకవర్గం పరిధిలో ఎట్టేకేలకు ' ప్రతిపాదించబడిన మద్నూర్ - రుద్రూర్ హైవే కి మహర్దశ మొదలైంది. గత కొన్ని సంవత్సర కాలంగా వివిధ రూపాలలో ఈ రహదారి యొక్క ప్రాధన్యత ని అటు కేంద్ర మంత్రి నితిన్ గడ్కారి కి మరియు ఇటు రాష్ట్ర రహదారుల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దృష్టి కి తీసుకెళ్ళి, నిరంత౼రం పర్యవేక్షిస్తూ, ఎప్పటికప్పుడు అధికారులతో సమన్వయం చేసుకుంటూ అందరిని పరుగులు పెట్టించిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు కృషి ఫలించింది. బోధన్ - బాసర - భైంసా రహదారి లో భాగంగా మద్నూర్ - రుద్రూర్ సెక్షన్ రహదారి కలదు. ఈ రహదారి నిర్మాణం కోసం 156 కోట్లు నిధులు విడుదల చేసింది. ఈ సంధర్భంగా జుక్కల్ ఎమ్మెల్యే పనితీరు పై ప్రజలు ప్రసంశ ల వర్షం కురిపిస్తున్నారు.. నిన్న యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ కి 200 కోట్లు .. ఈ రోజు మద్నూర్ - రుద్రూర్ రహదారి కోసం 155 కోట్లు విడుదల కావడం గమనర్హం. గతం లో ఉన్న శాసన సభ్యులు ఇలా పెద్ద మొత్తం లో నిధులు రాబట్టలేదని రాజకీయ పరిశీలకుల అభిప్రాయం. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఆధ్వర్యంలో జుక్కల్ నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతుంది. ఏది ఏమైనా నియోజకవర్ గ అభివృద్ధి పట్ల ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి ఉందని రుజువు అయింది.

## తిప్పాపూర్ లో పిడిఎస్ బియ్యం పట్టివేత

సూర్య- బిక్కనూర్



మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో మంగళవారం అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పోలీస్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది పట్టుకున్నారు. ఎస్సై ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన బుక్య శ్రీనివాస్ గ్రామంలో రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి తరలిస్తుండగా పక్క సమాచారం మేరకు నాలుగు క్వింటాళ్ల 83 కిలోల బియ్యాన్ని పట్టుకొని, బియ్యాన్ని తరలిస్తున్న ఆటోను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాహసిల్దార్ కిష్టయ్య పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## మధ్యాహ్న భోజనం పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు.

సూర్య, నాగిరెడ్డిపేట్



నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని మంగళవారం మండల కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు.

పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యతగా అంది స్తున్నారా లేదా అనే విషయమై తెలుసుకునేందుకు కాంగ్రెస్ నేతలు పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనంపై పాఠశాలలో విద్యార్థులను విచారించారు. వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యార్థులు మధ్యాహ్న భోజనమును చెట్ల కింద తింటున్నారని, పాఠశాలకు సరైన వంటగది, భోజనశాల లేదన్నారు. వీలైనంత త్వరగా వీటిని సమకూర్చేలా చూడాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంప్రసాద్ నాయకులకు తెలిపారు. ఈ విషయాన్ని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు దృష్టికి తీసుకెళతామని భోజనశాలతో పాటు వంటగదిని నిర్మించే చర్యలు తీసుకుంటామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో, తాండూర్ సొసైటీ అధ్యక్షులు ఆకిడి, గంగారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, క్రమశిక్షణ కమిటీ సభ్యులు రామచంద్రా రెడ్డి, మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ఠాగూర్, మండల కోఆర్డినేటర్ సభ్యులు నర్సింహారెడ్డి,మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ ఇమామ్,నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గులాం హుస్సేన్,నాయకులు, సంజీవులు, విట్టల్,తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రజలు అనధికారిక లేఔట్లు వెంటనే క్రమబద్ధీకరణ చేసుకోవాలి

(మొదటి పేజి తరువాయి)

వాతరింగ్ నిర్వహించాలని అన్నారు. అవసరమైన ట్యాంకర్లను కొనుగోలు చేయాలనీ ఇప్పటికే చెప్పడం జరిగిందని, పార్కు ల్లో చిన్న పిల్లలు ఆడుకునేందుకు, జిమ్ వంటివి ఏర్పాటుచేయాలని తెలుపడం జరిగిందని, వాటిని తొందరగా ఏర్పాటు చేయాలని తెలిపారు. వేసవికాలం నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అద్దె పై బోరు బావులు గుర్తించాలని సూచించారు. అవసరమైన చోట్ల ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని అన్నారు. హరిత హారం. క్రింద నాటిన మొక్కలను సంరక్షించాలనీ తెలిపారు. పట్టణంలో అనధికారికంగా ఏర్పాటుచేసిన హోర్డింగ్స్ లను తొలగించాలని, పర్మిషన్ ఉన్న హోర్డింగ్స్ లపై ఫ్లెక్సీ లు ఏర్పాటు చేసుకొనుటకు అనుమతించాలని తెలిపారు.డిమాండు మేరకు ప్రాపర్టీ టాక్స్ వసూలు చేయాలనీ తెలిపారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, మున్సిపల్ ఇంజనీర్ వేణు గోపాల్, సహాయ ఇంజనీర్ శంకర్,టీ.పి.ఎస్. గిరిధర్, ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నర్సరీ లో మొక్కలు ఎండి పోకుండా చూడాలి..!

(మొదటి పేజి తరువాయి)

దానికి అవసరమైన సౌకర్యాలను ఏర్పాటు చేయ్యడం లో నిర్లక్ష్యంగా ఉండరాదని అన్నారు, మొక్కలను నాటడం, వాటికి , ఎరువులు తగు పరిమాణంలో అందించాలని ఫీల్డ్ అసిస్టెంట్ హసన్ కు సూచించారు రానున్న వర్షాకాలం ని దృష్టిలో ఉంచుకొని మొక్కలను పంపిణీ చేయడానికి అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని ముందస్తుగా మొక్కలను ఈప్పటినుండే సిద్ధం చేయాలని సూచించారు, ఈ కార్యక్రమంలో, నర్సరీ సంరక్షకురాలు పంచాయతీ కార్యదర్శి బంకంటి సిద్దు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## విద్యుత్ షాక్ తో రైతు మృతి

సూర్య రాజంపేట



రాజంపేట మండలంలోని తలమడ్ల గ్రామంలో విద్యుత్ షాక్ గురై ఓ రైతు మృతి చెందిన సంఘటన మంగళ వారం చోటుచేసుకుంది. రాజంపేట ఎస్సై పుష్ప రాజ్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని తలమడ్ల గ్రామానికి చెందిన పెట్టిగాడి రామచంద్రం (61) రోజు మాదిరిగానే మంగళవారం ఉదయం 6 గంటల సమయంలో తన వ్యవసాయ పొలంలో నీరు పెట్టడానికి వెళ్లాడు. బోరు మోటర్ కేబుల్ వైరు తెగిపోయి బోరు స్టార్టర్ సరిచేస్తుండగా ప్రమాద భవిష్యత్తు కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడని ఎంతసేపటికి భర్త ఇంటికి రాకపోవడం గమనించిన భార్య రాజేశ్వరి వ్యవసాయ బోరు వద్దకు వెళ్లి చూడగా స్టార్టర్ డబ్బు వద్దరాంచంద్రం కింద పడిపోయి ఉన్నాడు. అది గమనించిన భార్య రాజేశ్వరి ఇరుపక్కల వ్యవసాయదారులు అయినటువంటి రైతులకు తెలపడంతో వారు వచ్చి చూడగా నిజంగానే స్టార్టర్ డబ్బా వద్ద రామచంద్రం మృతి చెంది ఉన్నాడు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై పుష్పరాజ్ తెలిపారు.

## యువకునిపై పోక్సో కేసు నమోదు.

**- రిమాండ్ కు తరలించిన పోలీసులు.**

సూర్య, నాగిరెడ్డిపేట్,

నాగిరెడ్డిపేట్ మండలములోని లింగంపల్లి కలాన్ గ్రామానికి చెందిన యువకుడు బుచ్చమ్మల ఉదయ్ కుమార్ పై మంగళవారం ఎల్లారెడ్డి సీఐ రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో పోక్సో కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై మల్లారెడ్డి తెలిపారు. ఎస్సై మల్లారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ఓ గ్రామానికి చెందిన 16 ఏళ్ల మైనర్ బాలికతో లింగంపల్లి కలాన్ గ్రామానికి చెందిన బుచ్చమ్మల ఉదయ్ కుమార్ కు ఇన్స్టాగ్రామ్ లో పరిచయం ఏర్పడింది. ఈనెల 2 వ తేదీన సదరు మైనర్ బాలిక అదృశ్యమైంది. బాలిక అదృశ్యం కావడంతో ఆమెకుటుంబ సభ్యులు ఈ నెల 3 వ తేదీన నాగిరెడ్డిపేట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు . దీంతో బాలిక అదృశ్యం పై కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు. లింగంపల్లి కలాన్ గ్రామానికి చెందిన బుచ్చమ్మల ఉదయ్ కుమార్ సదరు మైనర్ బాలికను నమ్మించి ఇతర ప్రాంతానికి తీసుకువెళ్లి మాయమాటలు చెప్పి ఆమెను శారారీకంగా లోబల్చుకున్నట్టు ఎస్సై తెలిపారు. ఈ మేరకు ఉదయ్ కుమార్ పై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్టు ఎస్సై మల్లారెడ్డి తెలిపారు.

# శాంతితోనే సమసమాజ స్థాపన

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపతి) కామారెడ్డిలో మంగళవారం రాజనీతి శాస్త్ర ఆధ్వర్యంలో 'పశ్చిమ ఆసియా ఉక్రెయిన్ సంక్షోభం - ప్రపంచ శాంతి పై ప్రభావం' అనే అంశంపై ఒకరోజు కార్యశాల రెండు సెషన్స్ గా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.విజయ్ కుమార్ మాట్లాడుతూ జాతీయ విశ్వవిద్యాలయ స్థాయిలో నిర్వహించే విధంగా కళాశాలలో వర్క్ షాప్ ఏర్పాటు చేయటం, విశిష్ట మేధోసంపన్నులు కలిగిన ముఖ్య వక్తలు హాజరు కావడం అభినందనీయమైన అంశమని, విద్యార్థులు ఇలాంటి వర్క్ షాప్ ద్వారా ప్రేరణ పొంది విశ్లేషణాత్మక ధోరణితో ప్రపంచ స్థాయి జ్ఞానాన్ని పొందాలని, యుద్ధాల వల్ల అభివృద్ధి కుంటుపడు తుందని, శాంతి ద్వారానే సమసమాజ స్థాపన జరుగుతుందని తెలిపారు. రాజనీతి శాస్త్ర విభాగ ధిపతి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే.కిష్టయ్య మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో ప్రపంచ






స్థాయిలో చర్చనీయాంశం అయిన అంశంపై కార్యశాల నిర్వహించటం గొప్ప విషయమని, ప్రతి వ్యక్తి గ్లోబల్ తో అనుసంధానమై ఉన్నాడని కామారెడ్డికి,ప్రపంచంలో ఎక్కడో నాలుగు వేల కిలోమీటర్ల దూరంలో జరిగే యుద్ధ ప్రభావ పరిణామాలను వివరిస్తూ, విద్యార్థులు ప్రాపంచిక జ్ఞానాన్ని పెంపొందించుకొని తద్వారా జీవన ప్రమాణాలు మెరుగుపరచుకోవాలని కోరారు. ముఖ్య అతిథి, రిసోర్స్ పర్సన్ డాక్టర్ మహమ్మద్ గౌస్ మొదటి సెషన్ లో పశ్చిమ ఆసియా, దేశాల జాబితా, ప్రజలు, సంస్కృతులు మరియు భాషలు గురించి వివరిస్తూ ఇజ్రాయిల్- పాలస్తీనియా ప్రజల మధ్య వివాదం ప్రపంచం లోనే అత్యంత దీర్ఘకాలంగా కొనసాగుతున్న అత్యంత హింసాత్మక వివాదాల్లో ఒకటని, ఈ యుద్ధ మూలాలు ఒక శతాబ్దానికి పైగా ఉన్నా యని తెలిపారు. ద్వితీయ అంకంలో ముఖ్య అతిథి, రిసోర్స్ పర్సన్ రాజనీతిశాస్త్ర విశ్లేషకులు ప్రొఫెసర్ వెంకటరమణ మాట్లాడుతూ రష్యా-ఉక్రెయిన్ దేశాల మధ్య యుద్ధం ప్రపంచ శాంతికి విఘాతమైనది అని,ఈ యుద్ధం కొనసాగింపులో అగ్రరాజ్యాల ఆయుధాల వ్యాపారం, ఖనిజాల దోపిడీ తదితర అంశాలు ఉన్నాయని, అభివృద్ధికి విఘాతంగా ఉన్న ఈ సమస్య సత్వరమే పరిష్కారం కావాలి అని,ఉక్రేన్ నాటో కూటమిలో చేరిక, యూరోపియన్ యూనియన్ లో సభ్యత్వం సమస్య జటిలం కావటానికి మూల కారణాలు అని వెంటనే యుద్ధాలకు ముగింపు పలకాలని కోరినారు. ఈ కార్యక్రమం లో అకాడమిక్, ఐక్యు ఏసి, యుజిసి, ఎన్సిసి సమన్వయకర్తలు డాక్టర్ పి. విశ్వప్రసాద్, అంకం జయప్రకాష్, డాక్టర్ గణేష్, డాక్టర్ సుధాకర్, పరిపాలన శాస్త్ర విభాగాధిపతి ఎన్.రాములు, డాక్టర్ దినకర్, హిందీ ఆచార్యులు డాక్టర్ జి శ్రీనివాసరావు, అర్థశాస్త్ర, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ రాజ్ గంభీరావు, డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్, గౌతమి, అధ్యాపకులు ఫర్హీన్ ఫాతిమా, మానస, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## రైల్వే డిఆర్ఎం ను కలిసి సీతారాముల నవరాత్రి ఉత్సవాలకు పర్మిషన్ ఇవ్వాలని వినతి

**- ఆర్య వైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు**

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి పట్టణంలోని స్థానిక రైల్వే స్టేషన్ ప్రాంతంలో సీతారాముల నవరాత్రి ఉత్సవాల కొరకు రైల్వే డిఆర్ఎం ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు మొగిలిపల్లి భూమేష్ గుప్తా ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని రైల్వే %ణ=వీ% గారి వద్ద శ్రీ సీత రాముల నవరాత్రి 64 వ సంవత్సరం ఉత్సవాల సందర్భంగా రైల్వే స్టేషన్ ఏరియా లో జరిగే కార్యక్రమానికి పర్మిషన్ విషయంలో కామారెడ్డి %మీణా% శ్రీ కాటిపల్లి వెంకటరమణారెడ్డి గారి చొరవతో %ణ=ఖజజ% మెంబెర్ మొగిలిపల్లి భూమేష్ గారు మరియు సీతారాముల కమిటీ ఆధ్వర్యంలో పర్మిషన్ తీసుకొకడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కార్మికులను సన్మానించిన పంచాయతీ కార్యదర్శి

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రానికి చెందిన ఆశా కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు, ఐకెపి సిబ్బంది, గ్రామపంచాయతీ మహిళా కార్మికులను మంగళవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో పంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని గ్రామంలో వారు చేస్తున్న సేవలను గుర్తించి సన్మానించడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది సిద్ధిరాములు,భూషణం మహిళా కార్మికులు పాల్గొన్నారు

## స్వదేశీ జాగరణ మంచ్ తెలంగాణ రాష్ట్ర యువ ప్రముఖ్ గా డా.వంగ రాహుల్

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి పట్టణ పరిధిలోని దేవునిపల్లికి చెందిన డా.వంగ రాహుల్ ను స్వదేశీ జాగరణ మంచ్ తెలంగాణ రాష్ట్ర యువ ప్రముఖ్ గా ఆల్ ఇండియా స్వదేశీ జాగరణ మంచ్ కన్వీనర్ ఆర్.సుందరం జీ నియమించినట్లు తెలంగాణ ప్రాంత సంఘటనా మంత్రి రచ్చ శ్రీనివాస్ తెలి పారు. ఈ మేరకు ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం రాయ పూర్ లో మార్చ్ 9,10 తేదీల్లో జరిగిన అఖిల భారత స్వదేశీ జాగరణ మంచ్ సమావేశా ల్లో ప్రకటించారు. డా.రాహుల్ RSS లో స్వయం సేవక్ గా ఉంటూనే ఇది వరకు ఏబీవీపీలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉపాధ్యక్షుడిగా, కామారెడ్డి పట్టణ ఉపాధ్యక్షుడిగా,ఉమ్మడి నిజామా బాద్ జిల్లా ప్రేరణ ప్రముఖ్ గా బాధ్యతలు నిర్వర్తించారు. విద్యార్థి ఉద్యమాల్లో, తెలంగాణ ఉద్యమంలో అనేక రకాల కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆస్తుల పరిరక్షణలో,తెలంగాణ విశ్వ విద్యాలయం సౌత్ క్యాంపస్ అభివృద్ధిలో తనదైన శైలి ప్రదర్శించారు. అనంతరం స్వదేశీ జాగరణ మంచ్ కామారెడ్డి జిల్లా సంపర్క ప్రము ఖ్ గా, జిల్లా కన్వీనర్ గా బాధ్యతల్లో కొనసా గారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన అఖిల భారత స్వదేశీ జాగరణ మంచ్ కన్వీనర్ ఆర్.సు oదరం జీ, దక్షిణ మధ్య క్షేత్ర(తెలంగాణ, ఆంధ్రప్రదేశ్,కర్ణాటక రాష్ట్రాలు) సంఘటనా మంత్రి జగదీష్ జీ, దక్షిణ మధ్యక్షేత్ర ప్రముఖ్ డా.లింగమూర్తి జీ, తెలంగాణ ప్రాంత కన్వీనర్ హరీష్ బాబు,తెలంగాణ ప్రాంత సంఘటనా మంత్రి రచ్చ శ్రీనివాస్ లకు ఆయన ధన్యవాదా లు తెలిపారు. స్వదేశీ జాగరణ మంచ్ ,స్వావలంబి అభియాన్ లో యువకులను సమాయత్తం చేసేందుకు మరింత బాధ్యతాయుతంగా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఆయనకు రాష్ట్ర బాధ్యత రావడం పట్ల పలువురు జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు.



## గ్రామాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని అన్ని గ్రామాలలో దాతల సహకారంతో సీసీ కెమెరాల ఏర్పాటును వేగవంతం చేయాలని, అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి సూచించారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పెండింగ్లో ఉన్న కేసుల వివరాలను సిఐని అడిగి తెలుసుకున్నారు. దొంగతనాల నివారణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ సంపత్ కుమార్,ఎస్సై ఆంజనేయులు,పోలీస్ సిబ్బంది ఉన్నారు

# పసుపు రైతులు ఆందోళన చెంద వద్దు

## - కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి

**సూర్య - మోపాల్**

పసుపు ధర విషయంలో రైతులు ఆందోళన చెంద వలసిన అవసరం లేదని నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూడా చైర్మెన్ కేశవేణు తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ గత మూడు, నాలుగు, రోజులుగా జిల్లాలో పసుపు ధర గురించి రైతులు ఆందోళన చెందుతున్నారని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పసుపు కొనుగోళ్లు కొనుగోళ్లకు పత్యేక అధికారిని నియామించాలని జిల్లా కలెక్టర్ ను కోరడం జరిగింది.పత్యేక అధికారిని నియామించి రైతులకు




న్యాయం చేస్తామని రైతులు ఆందోళన చెందాలిసిన అవసరం లేదని హామీ ఇచ్చారు. ఎంపీ అరవింద్ పసుపు బోర్డు తెచ్చానని గొప్పలు చెప్పుకుంటున్నారని, నిజామాబాద్ లో పసుపు పండిస్తే ఢిల్లీ లో పెట్టడం ఏంటని ప్రశ్నించారు. వెంటనే పసుపు బోర్డు నిజామాబాద్ లో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాకు చెందిన వారే పసుపు బోర్డు కు చైర్మెన్ ఉన్న పసుపు రైతులకు అన్యాయం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ రైతులకు అండగా ఉంటుందని చేప్పారు. పసుపు ధర ఎందుకు తగ్గిందో బోర్డు చైర్మెన్, ఎంపీ అరవింద్ చేప్పాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పసుపు రైతుల సమస్య తీర్చే విదంగా ప్రణాళిక రూపొంది స్తుందని తెలిపారు. ఈ సమావేశ ములో సినియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, జిల్లా ఓబీసీ అధ్యక్షుడు నరేందర్ గౌడ్, సేవాదళ్ అధ్యక్షుడు సంతోష్, గోపి,వేణు రాజ్,బింగి శుభం, సాయికిరణ్,కౌసిక్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ బాలుర వసతి గృహం తనిఖీ

**సూర్య ఏర్గట్ల**



ఏర్గట్ల మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని మండల ప్రత్యేక అధికారి, డి ఎల్ పి ఓ శివకృష్ణ, ఎంపీఓ శివ చరణ్ లత కలిసి మంగళవారం తనిఖీ చేశారు. బాలుర వసతి గృహంలో విద్యార్థుల గదులు, రికార్డులు, స్టోర్ రూమ్, వంటగది, వసతి గృహ పరిసరాలు పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. అనంతరము గ్రామపంచాయతీ సిబ్బంది నిర్వహిస్తున్న ఇంటి పన్ను వసూళ్లను పరిశీలించి మండలంలో ఇంటి పన్నులు 100% వసూలు చేయాలని గ్రామ పంచాయతీ కార్యదర్శికి సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జాకీర్ హుస్సేన్, కారోబార్ సాయన్న, రఫిక్ గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి..

## - ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి పట్టణంలోని స్థానిక మున్సిపల్ ఆఫీసు ముందు మంగళవారం రోజున మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ విభాగాల ఆధ్వర్యంలో దీక్ష చేపట్టడం జరిగిందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భాగయ్య తెలిపారు. కామారెడ్డి జిల్లాలో ఎమ్మార్పీఎస్ నిరసన దీక్ష చేపట్టడం జరిగింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు నిండు శాసనసభలో మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చే దాకా వరకు ఎలాంటి ఉద్యోగ నియమాకాలను



చేపట్టకూడదని గ్రూప్ వన్ గ్రూప్ టు గ్రూప్ త్రీ పరీక్ష ఫలితాలను ప్రకటించాలని నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఎంఆర్పిఎస్ నిరసన దీక్ష కామారెడ్డి జిల్లా శ్రీ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈరోజు కామారెడ్డిలో నిరసన దీక్షలు కొనసాగుతున్నాయి ఈ దీక్షలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఎమ్మార్పీఎస్ మహిళా విభాగం అధ్యక్షులు సత్తి గారి లక్ష్మి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంతి పద్మారావు మాదిగ మాదిగ రాజకీయ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆరు బాగయ్య మాదిగ నాగిరెడ్డి పేట మండలం అధ్యక్షులు తుంట సాయిలు మాదిగ రామారెడ్డి మండల్ అధ్యక్షులు కొత్త యాదగిరి మాదిగ గన్నారం అల్లూరి రంగరి సాయిలు బీఎస్పీ పార్టీ సీనియర్ ఎర్ర శివరాజ్ కన్నాపూర్ లింగం శ్రీకాంత్ సంగమేశ్వర్ దీక్షలో పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్.

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండలంలోని హాజీపూర్ తండాకు చెందిన సభావత్ గంగారాం మూడు రోజుల క్రితం గుండె పోటుతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ ఆల్ ఇండియా బంజారా సేవ సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు రాములు నాయక్ మంగళవారం బాధిత కుటుంబానికి పరామర్శించి మనోధైర్యం కల్పించారు.వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ధైర్యం చెప్పారు. అనంతరం ఆర్థిక సాయం చేశారు. ఆయన వెంట రాష్ట్ర బంజారా నాయకులు కిషన్ సింగ్, రాందాస్ నాయక్, ప్రతాప్ సింగ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, బన్సీ నాయక్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు కంటి పరీక్షలు

### - దృష్టిలోపం ఉన్నవారికి అద్దాల పంపిణీ

**సూర్య- నవీపేట్:**



అందత్వ నివారణలో భాగంగా గత 15 రోజుల క్రితం మండలంలో గల 62 ప్రభుత్వ పాఠశాలలో 217 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించిన వైద్యాధికారులు 171 మంది విద్యార్థులకు దృష్టిలోపం మరియు ఇతర కంటి సమస్యలతో బాధపడుతున్నట్లు వైద్య అధికారులు గుర్తించారు. కంటి సమస్యలున్న విద్యార్థులలో 48 మందికి మంగళవారం రోజు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో కళ్లద్దాలు పంపిణీ చేశారు. మిగతా విద్యార్థులకు త్వరలోనే కళ్లద్దాలు అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారిని డాక్టర్ శిఖర, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రొసీడింగ్ లు అందజేసిన వినయ్ కుమార్ రెడ్డీ

**సూర్య మాక్లూర్**



మాక్లూర్ మండల కేంద్రంలో గల ఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో మంగళవారం ఆర్మూర్ నియోజ కవర్గ ఇంచార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులకు ఎస్డిఎఫ్,సీఆర్ఆర్ ప్రొసిడింగ్ కాపీలను అందజేశారు.ఈ సందర్బంగా వినయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామాల్లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడం ఆనందంగా ఉందన్నారు.ఆర్మూర్ నియోజకవర్గనికి నిధులు రావడానికి కృషి చేసిన జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్,బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డీ కీ కృతజ్ఞతలు తెలిపారు.రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన నాయకులను గెలిపించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవి ప్రకాష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేశ్వర్ రావు,విండో చైర్మెన్ అశోక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డిని కలిసిన తపస్ నాయకులు

**సూర్య కామారెడ్డి టౌన్**



MLC ఎన్నికల్లో విజయదుందుభి మోగించిన తపస్ బలపర్చిన మల్క కొమురయ్య , బి.జె.పి ఎం.ఎల్ .సి అంజిరెడ్డి గారి విజయాన్ని పురస్కరించుకుని కామారెడ్డి ఎం ఎల్ ఏ కాటిపల్లి వెంకటరమణ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కామారెడ్డి తపస్ జిల్లా శాఖ బాధ్యులు పుల్గం రాఘవరెడ్డి, లక్ష్మీపతి, ఆంజనేయులు, దత్తాచారి, పవన్ కుమార్, శ్యామ్ గౌడ్, సంతోష్, శ్రీనివాస్ శర్మ, భాస్కర్ తదితరులు మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకోవడం జరిగినది. ఈ సందర్భంగా కామారెడ్డి ఎమ్మెల్యే మాట్లాడుతూ టీచర్ ఎమ్మెల్సీగా మిల్కా కొమురయ్య, గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీగా అంజిరెడ్డి గెలుపొందడం అభినందించాల్సిన విషయమని ఆయన అన్నారు. అంతేకాకుండా భవిష్యత్తులో రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం రావడం ఖాయమని కామారెడ్డి ఎమ్మెల్యే తాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ నాయకులతో పాటు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పట్టణంలోని అశోక్ నగర్ కాలనీలో ట్రాన్స్ఫార్మర్ సామర్థ్యాన్ని పెంచిన ఎస్ ఈ శ్రావణ్ కుమార్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

అశోక్ నగర్ కాలనీలో 100KVA నుండి 160KVA ట్రాన్స్ఫార్మర్ సామర్థ్యవృద్ధి కామారెడ్డి, 11 న సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా, కామారెడ్డి పట్టణంలోని అశోక్ నగర్ కాలనీలో ఎస్ఎస్ నంబర్ 236 గల ట్రాన్స్ఫార్మర్‌ను 100KVA నుండి 160KVA కు పెంచారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి, కామారెడ్డి, కామారెడ్డి టౌన్ మరియు ఆపరేషన్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కామారెడ్డి గారు మాట్లాడుతూ, ఈ ట్రాన్స్ఫార్మర్ సామర్థ్యవృద్ధి వల్ల అశోక్ నగర్ కాలనీ వాసులకు మెరుగైన విద్యుత్ సరఫరా అందుబాటులోకి వస్తుందని తెలిపారు. అదనంగా, ఎలాంటి విద్యుత్ సమస్యలు ఎదురైన 1912 నంబర్‌కు కాల్ చేయాలని ప్రజలకు సూచించారు.

## ఉపాధి హామీ పనులు పరిశీలించిన ఎంపీడీవో

**సూర్యలింగంపేట్**



లింగంపేట్ మండలంలోని ఎల్లారం గ్రామంలో ఉపాధి హామీ పనులను ఎంపీడీవో నరేష్ పరిశీలించారు.మంగళవారం గ్రామంలో ఉపాధి కూలీలు చేపడుతున్న ఫిష్ పాండ్ పనులు నర్సరీలను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఉపాధి కూలీల చేత భూముల అభివృద్ధి చేసుకోవడం వల్ల రైతులకు ఖర్చులు తగ్గుతూ భూముల అభివృద్ధి చెందుతాయని అన్నారు.ఎండలు తీవ్రం కావడంతో నర్సరీలో మొక్కలు వాడిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన క్షేత్ర సహాయకులకు సూచించారు. కూలీలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వీరి వెంట పంచాయతీ కార్యదర్శి యాసూబ్, క్షేత్ర సహాయకులు సాయన్న కూలీలు ఉన్నారు.

## బోనాల్లో ఎల్లమ్మకు ఘనంగా బోనాలు

**సూర్యలింగంపేట్**

లింగంపేట్ మండలంలోని బోనాల గ్రామంలో మంగళవారం గౌడ కులస్తులు రేణుక ఎల్లమ్మకు ఘనంగా బోనాలు తీశారు.గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన రేణుక దేవతకు గౌడ కులస్తులు ఇంటింటికో బోనం అలంకరించి గ్రామంలోని ప్రధాన వీధుల గుండ ఊరేగింపు నిర్వహించారు.భక్తిశ్రద్ధలతో మొక్కులు తీర్చుకున్నారు.పిల్ల పాపలను సల్లంగా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘ సభ్యులు,మహిళలు కులస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఎల్లారెడ్డి ఎక్సైజ్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఉమ్మడి జిల్లా ఎక్సైజ్ శాఖ డిప్యూటి కమిషనర్ వి. సోమిరెడ్డి ...!

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి సబ్ డివిజన్ ఆప్కారి శాఖ కార్యాలయాన్ని మంగళ వారం సాయంత్రం ఉమ్మడి జిల్లా నిజామాబాద్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ వి. సోమిరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు 2006 నుంచి ఇప్పటి వరకు జరిగిన, నమోదైన కేసులను , దస్త్రాలను తనిఖీ చేసి అన్ని సక్రమంగా ఉండటం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాల రవాణా, గంజాయి పట్ల ఉక్కు పాదం మోపాలని ఎక్సైజ్ సీఐ షాకీర్ హైమద్ , ఎక్సైజ్ ఎస్సై జగన్మోహన్ ల కు పలు సూచనలు చేశారు, గుడుంబా నిలువలు లేకుండా చూడాలని. అక్రమ మద్యం దుకాణాలపై ఒక కన్నేసి ఉంచాలని,తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ వి.సోమిరెడ్డి, స్థానిక ఎక్సైజ్ సీఐ ఎండి.షాఖీర్ అహ్మద్, ఎస్ఐ జగన్ మోహన్, హెడ్ కానిస్టేబుల్ పెంటయ్య, జూనియర్ అసిస్టెంట్ లు జనార్ధన్, ఆనంద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ

**సూర్యలింగంపేట్**



లింగంపేట మండలంలోని లింగంపల్లి ఖుర్దు గ్రామంలో మంగళవారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును బాధితులకు పంపిణీ చేసినట్లు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేఖర్ తెలిపారు.ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశానుసారం గ్రామానికి చెందిన పోతరాజు సాయికిరణ్ కు 60 వేల రూపాయల చెక్కును ఇంటి వద్దకు వెళ్లి అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భానుచందర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థిని విద్యార్థులకు రాత పరీక్షల ప్యాడ్ల పంపిణి

**సూర్య కమ్మర్ పల్లి**

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్ పల్లి మండల కేంద్రంలోని హాసకూతుర్ గ్రామంలో పదవ తరగతి విద్యార్థులకు జరగబోయే పరీక్ష కోసం ముందుగానే విద్యార్థిని,విద్యార్థులకురాత పరీక్ష ప్యాడ్లను అదే గ్రామానికి చెందిన అడ్వకేట్ మోహన్ నాయక్ రాత పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మోహన్ నాయక్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు విద్యార్థిని, విద్యార్థులకు ఈ పరీక్షలు తొలిమెట్టు మంచి భవిష్యత్తు ముందు ముందుగా ఉంటాది కాబట్టి పదవ తరగతి పరీక్షలకు బాగా కష్టపడి మంచి గ్రేడ్ మార్కులతో ఉత్తీర్ణులు అవ్వాలని క్రమశిక్షణతో ముందుకు సాగాలని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ హెడ్ మాస్టర్ మూర్తి, శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి మహేష్, మేడం రమేష్, నాయిని పురుషోత్తం స్కూల్ స్టాఫ్ పాల్గొనడం జరిగింది.



# షబ్బీర్ అలీకి మంత్రి పదవి కేటాయించాలి

**సూర్య- బిక్కనూర్**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కి ఎమ్మెల్సీ పదవి కేటాయించి మంత్రి పదవి ఇవ్వాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పెద్దలను కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ 44 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన షబ్బీర్ అలీ పార్టీ అధికారంలో ఉన్న లేకపోయినా పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీని ఎంతో బలోపేతం చేశారని, ఆయన చేసిన సేవలను ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ గుర్తించి



ఎమ్మెల్సీ కేటాయించి మంత్రివర్గంలోకి తీసుకోవాలని వేడుకున్నారు. షబ్బీర్ అలీకి మంత్రి పదవి ఇస్తే ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఎంతో అభివృద్ధి చెందుతుందని, కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తించి ఇప్పటికైనా కాంగ్రెస్ పెద్దలు ఎమ్మెల్సీ కేటాయించి మంత్రి పదవి ఇవ్వాలని కోరారు



## ఫార్మేషన్ రోడ్డు పనులను పరిశీలించిన ఎంపివో అతినారపు ప్రకాష్...!

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండలంలోని భిక్కనూర్ గ్రామంలో గత కొన్నిరోజుల నుండి కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను మంగళవారం. ఎంపీ ఓ అతినారపు ప్రకాష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి సమస్యలను తెలుసు కున్నారు. ఫార్మేషన్ రోడ్డుతో పాటు మరిన్ని పనులు చేసుకునేందుకు అవసరమైన తీర్మానాలు ఇవ్వాలని ఫీల్డ్ అసిస్టెంట్ భాగయ్య కు సూచించారు. గతంలో పంట కాలువల వెంబడి ఉన్న చిన్నపాటి ఫార్మేషన్ రోడ్డు కబ్జాకు గురైందని, దాని పునరు ద్ధరణకు చర్యలు తీసుకోవాలని కూలీలు ఎంపీ ఓ అతినారపు ప్రకాష్ ను కోరారు. ఈ విషయమై సర్వే చేపట్టేందుకు వీలుగా తాను తహసిల్దార్ కు లేఖ రాస్తానని ఆయన తెలిపారు. చివరగా ఉపాధి హామీ కూలీల హాజరును ఆయన పరిశీలించారు. ఫీల్డ్ అసిస్టెంట్ నిర్ణయించిన కొలతల ప్రకారం పనులు చేసుకోవాలని పలు రకాల సూచనలు చేశారు.

అనంతరం ఫీల్డ్ అసిస్టెంట్ బాగయ్య మాట్లాడుతూ ఉపాధి హామీ పనులలో భాగంగా గ్రామ పొలిమేరల్లోని స్మశాన వాటిక మీదుగా నూరుగంటిరాళ్ల ప్రాంతం వరకు ఫార్మేషన్ రోడ్డు నిర్మాణం చేపడుతున్నా మన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి స్వప్న, గ్రామ మాజీ ఉప సర్పంచ్ గోనె శ్రీకాంత్, కారోబార్ రాజు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## డీపీవో ను కలిసిన మాజీ ఎంపీపీ దంపతులు...!!!

**సూర్య బాల్కొండ /ముప్కాల్:**

నిజామాబాద్ జిల్లా నూతన డీపీవో గా శ్రీనివాస్ రావ్ సోమవారం రోజు ఉదయం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంలో మంగళవారం రోజు ఉదయం ముప్కాల్ మాజీ ఎంపీపీ సామ పద్మ-వెంకట్ రెడ్డి దంపతులు పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావ్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తూ స్వాగతం పలికారు. అనంతరం మండలంలో ఉన్న సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగులో ఉన్న పలు అభివృద్ధి పనులు ముందుకు సాగేలా చూడాలని విజ్ఞప్తి చేశామన్నారు.

## పట్టణంలోని అశోక్ నగర్ కాలనీలో ట్రాన్స్ఫార్మర్ సామర్థ్యాన్ని పెంచిన ఎస్ ఈ శ్రావణ్ కుమార్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

అశోక్ నగర్ కాలనీలో 100KVA నుండి 160KVA ట్రాన్స్ఫార్మర్ సామర్థ్యవృద్ధి కామారెడ్డి, 11 న సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా, కామారెడ్డి పట్టణంలోని అశోక్ నగర్ కాలనీలో ఎస్ఎస్ నంబర్ 236 గల ట్రాన్స్ఫార్మర్‌ను 100KVA నుండి 160KVA కు పెంచారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి, కామారెడ్డి, కామారెడ్డి టౌన్ మరియు ఆపరేషన్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కామారెడ్డి గారు మాట్లాడుతూ, ఈ ట్రాన్స్ఫార్మర్ సామర్థ్యవృద్ధి వల్ల అశోక్ నగర్ కాలనీ వాసులకు మెరుగైన విద్యుత్ సరఫరా అందుబాటులోకి వస్తుందని తెలిపారు. అదనంగా, ఎలాంటి విద్యుత్ సమస్యలు ఎదురైన 1912 నంబర్‌కు కాల్ చేయాలని ప్రజలకు సూచించారు.

## బాధిత కుటుంబానికి పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్.

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండలంలోని హాజీపూర్ తండాకు చెందిన సభావత్ గంగారాం మూడు రోజుల క్రితం గుండె పోటుతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ ఆల్ ఇండియా బంజారా సేవ సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు రాములు నాయక్ మంగళవారం బాధిత కుటుంబానికి పరామర్శించి మనోధైర్యం కల్పించారు.వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ధైర్యం చెప్పారు. అనంతరం ఆర్థిక సాయం చేశారు. ఆయన వెంట రాష్ట్ర బంజారా నాయకులు కిషన్ సింగ్, రాందాస్ నాయక్, ప్రతాప్ సింగ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, బన్సీ నాయక్ తదితరులు ఉన్నారు.

## ఎల్లారెడ్డి ఎక్సైజ్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఉమ్మడి జిల్లా ఎక్సైజ్ శాఖ డిప్యూటి కమిషనర్ వి. సోమిరెడ్డి ...!

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి సబ్ డివిజన్ ఆప్కారి శాఖ కార్యాలయాన్ని మంగళ వారం సాయంత్రం ఉమ్మడి జిల్లా నిజామాబాద్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ వి. సోమిరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు 2006 నుంచి ఇప్పటి వరకు జరిగిన, నమోదైన కేసులను , దస్త్రాలను తనిఖీ చేసి అన్ని సక్రమంగా ఉండటం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాల రవాణా, గంజాయి పట్ల ఉక్కు పాదం మోపాలని ఎక్సైజ్ సీఐ షాకీర్ హైమద్ , ఎక్సైజ్ ఎస్సై జగన్మోహన్ ల కు పలు సూచనలు చేశారు, గుడుంబా నిలువలు లేకుండా చూడాలని. అక్రమ మద్యం దుకాణాలపై ఒక కన్నేసి ఉంచాలని,తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ వి.సోమిరెడ్డి, స్థానిక ఎక్సైజ్ సీఐ ఎండి.షాఖీర్ అహ్మద్, ఎస్ఐ జగన్ మోహన్, హెడ్ కానిస్టేబుల్ పెంటయ్య, జూనియర్ అసిస్టెంట్ లు జనార్ధన్, ఆనంద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ

**సూర్య,లింగంపేట్**

లింగంపేట మండలంలోని లింగం పల్లి ఖుర్దు గ్రామంలో మంగళవారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును బాధితులకు పంపిణీ చేసినట్లు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేఖర్ తెలిపారు.ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశానుసారం గ్రామానికి చెందిన పోతరాజు సాయికిరణ్ కు 60 వేల రూపాయల చెక్కును ఇంటి వద్దకు వెళ్లి అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భానుచందర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థిని విద్యార్థులకు రాత పరీక్షల ప్యాడ్ల పంపిణి

**సూర్య కమ్మర్ పల్లి**

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్ పల్లి మండల కేంద్రంలోని హాసకూతుర్ గ్రామంలో పదవ తరగతి విద్యార్థులకు జరగబోయే పరీక్ష కోసం ముందుగానే విద్యార్థిని,విద్యార్థులకురాత పరీక్ష ప్యాడ్లను అదే గ్రామానికి చెందిన అడ్వకేట్ మోహన్ నాయక్ రాత పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మోహన్ నాయక్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు విద్యార్థిని, విద్యార్థులకు ఈ పరీక్షలు తొలిమెట్టు మంచి భవిష్యత్తు ముందు ముందుగా ఉంటాది కాబట్టి పదవ తరగతి పరీక్షలకు బాగా కష్టపడి మంచి గ్రేడ్ మార్కులతో ఉత్తీర్ణులు అవ్వాలని క్రమశిక్షణతో ముందుకు సాగాలని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ హెడ్ మాస్టర్ మూర్తి, శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి మహేష్, మేడం రమేష్, నాయిని పురుషోత్తం స్కూల్ స్టాఫ్ పాల్గొనడం జరిగింది.

## బోనాల్లో ఎల్లమ్మకు ఘనంగా బోనాలు

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండలంలోని బోనాల గ్రామంలో మంగళవారం గౌడ కులస్తులు రేణుక ఎల్లమ్మకు ఘనంగా బోనాలు తీశారు.గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన రేణుక దేవతకు గౌడ కులస్తులు ఇంటింకో బోనం అలంకరించి గ్రామంలోని ప్రధాన వీధుల గుండ ఊరేగింపు నిర్వహించారు.భక్తిశ్రద్ధలతో మొక్కులు తీర్చుకున్నారు.



## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండండి she team పై అవాహన కార్యక్రమం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

దేవునిపల్లి మండలం అడ్లూరు గ్రామం,జడ్పిహెచ్ఎస్ హైస్కూల్ నందు మంగళవారం రోజున కళాబృందం ప్రోగ్రాం నిర్వహించనైనది. కార్యక్రమములో షీటీం, సైబర్ క్రైమ్,గురించి అవగాహన కల్పించనైనది. షీటీం నెం. 8712686094, సైబర్ నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేసి వినియోగించుకోవలేనని చెబుతూ, అత్యవసర పరిస్థితుల toll free numbers 100, 108, 1930, 181 ల విలువలు తెలుపనైనది. ప్రతి మహిళ ఫోన్ నందు T -Safe app డౌన్లోడ్ చేసుకోవాలి ఇది మహిళలకు చాలా అత్యవసరమైనది అని తెలుపడం జరిగింది, ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని వారికి తెలుపునైనది మరియు మారకద్రవ్యాల వినియోగాన్ని అందరూ మానుకోవాలని తెలియజేయడం జరింగింది ఈ కార్యక్రమంలో కళాబృందం మరియు భరోసా టీం కళాశాల హెడ్మాస్టర్ సుమలత తోపాటు ఇతర ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య మాక్లూర్**



మాక్లూర్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం మండల కేంద్రంలో జర్నలిస్టుల ఆధ్వర్యంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సమావేశానికి హాజరయ్యారు.అనంతరం నూతన కార్యవర్గన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మమ్ముళ్ళ మహేందర్,ప్రధాన కార్యదర్శిగా పోతన్న,ఉపాధ్యక్షులుగా రమేష్,కార్యదర్శిగా నవీన్, కోశాధికారిగా శంకర్,సలహాదారులుగా సుదర్శన్,పోశెట్టి,కార్యవర్గ సభ్యులుగా సాయి ప్రదీప్,సతీష్,బాబాన్న,అరుణ్,రాజు లను ఎన్నుకున్నారు.



## బీసీ బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్రంలోని స్థానిక బిసి బాలుర వసతి గృహాన్ని మంగళవారం ఉదయం ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్ పరసరా ప్రాంతాలను పరిశీలించి, విద్యార్థులకు అందిస్తున్న భోజన మెనూ అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. బిసి బాలుర వసతి గృహంలో విద్యార్థులకు అందుతున్న సేవల పట్ల ఎంపీడీవో సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారిని సునీత, వసతి గృహ సిబ్బంది గంగారం విద్యార్థులు ఉన్నారు

## ఉపాధి హామీ పనులు పరిశీలించిన ఎంపీడీవో

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండలంలోని ఎల్లారం గ్రామంలో ఉపాధి హామీ పనులను ఎంపీడీవో నరేష్ పరిశీలిం చారు.మంగళవారం గ్రామంలో ఉపాధి కూలీలు చేపడుతున్న ఫిష్ పాండ్ పనులు నర్సరీలను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఉపాధి కూలీల చేత భూముల అభివృద్ధి చేసుకోవడం వల్ల రైతులకు ఖర్చులు తగ్గుతూ భూముల అభివృద్ధి చెందుతాయని అన్నారు.ఎండలు తీవ్రం కావడంతో నర్సరీలో మొక్కలు వాడిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన క్షేత్ర సహాయకులకు సూచించారు. కూలీలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వీరి వెంట పంచాయతీ కార్యదర్శి యాసూబ్, క్షేత్ర సహాయకులు సాయన్న కూలీలు ఉన్నారు.